# యాపె నామమును

# ఉచ్చరించకుండా చేసిన యూదా రబ్బీలు

ఒకరోజు మేము వాడపల్లిలో ఒక మీటింగుకి వెళ్ళాము. అక్కడికి ఒక అబ్బాయి వచ్చాడు. నన్ను చూసి "బరూక్ హాషేమ్" అని అన్నాడు. అంటే ఏమిటి అని నేను అడిగాను. అది అతనికి తెలియదు. ఏమో నాకు తెలియదు అన్నాడు. మరి ఎందుకు అలా అన్నావు అంటే, మా సమాజములో అందరు అలా చెప్పుకుంటారు అదే నేను ఇక్కడ చెప్పాను అన్నాడు. మీ సమాజము ఎక్కడ ఏమిటి అని అడిగాను. రాజమండ్రి దగ్గర బొమ్మూరులో ఉంది అన్నాడు.

మాకు హెబ్రీ నేర్పిస్తారు, హెబ్రీలోనే పాటలు పాడతాం, హెబ్రీలోనే అంటూ ఏదేదో చెప్పబోయాడు. నీకు హెబ్రీ వచ్చునా మాట్లాడతావా అని అడిగితే ఏమీ రాదు అన్నాడు. మరి దేనికి నీకు హెబ్రీ కావాలి అని అడిగితే ఏమీలేదు.

హెబ్రీ నేర్పిస్తాం హెబ్రీ నేర్పిస్తాం అనే యషువ మెస్సీయ సమాజాలలో ఉన్న అందరిని ఆకర్షించి కొందరిని జూడాయిజం లోకి, కొందరిని భ్రష్టత్వానికి నడిపించారు. ఈ భ్రష్టులందరు ఫైనల్ గా యెలోహీమ్ నామమును మరిచిపోయేల చేసి నంగనాచి కబుర్లు చెప్పుకుంటూ బ్రతికేస్తున్నారు. యెలోహీమ్ వారు, అదోనై వారు,  హాషేమ్ వారు, అంటూ అమాయక

Isaac E.Kusuma

విశ్వాసులను మోసం చేస్తూ సమాజాలు విడగొట్టి బ్రతికేస్తున్నారు. బ్రతుకు నేర్చగలిగిన వారు చేసే తప్పుడు పనులే ఈ హెబ్రీ వెనుక ఉన్న నాటకం.

# యషువ మెస్సీయ షలోమ్ అని చెప్పమంటే, ఈ అబద్ధికులు బరూక్ హాషేమ్ అని నేర్పుతారు.

సువార్తలలో - యషువ నోటి నుండి:

లూకా 24:36 వారు ఈలాగు మాటలాడుచుండగా ఆయన వారి మధ్యను నిలిచి - మీకు సమాధానము (షలోమ్) అని వారితో చెప్పెను

యోహాను 20:19 ఆదివారం సాయంత్రం శిష్యులు భయంతో తలుపులు మూసికొని ఉన్నప్పుడు యషువ వచ్చి వారి మధ్యను నిలిచి - మీకు సమాధానము కలుగును గాక (షలోమ్) అని వారితో చెప్పెను

యోహాను 20:21 అదే రోజు మళ్లీ: "యషువ మరల వారితో - మీకు సమాధానము కలుగును గాక; (షలోమ్) తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నాను అని చెప్పెను

యోహాను 20:26 8 రోజుల తర్వాత తోమా కోసం మళ్లీ ప్రత్యక్షమై: యషువ వచ్చి వారి మధ్యను నిలిచి - మీకు సమాధానము కలుగును గాక (షలోమ్) అని చెప్పెను.

లూకా 10:5-65  మీరు ఏ యింట ప్రవేశించినను మొదట ఈ యింటికి సమాధానము కలుగును గాక (షలోమ్) అని చెప్పుడి 6 అక్కడ సమాధానపుత్రుడు ఉండినయెడల మీ సమాధానము అతని మీద నిలుచును, లేనియెడల అది మీయొద్దకు తిరిగి వచ్చును.

Isaac E. Kusuma

నేను చూపించిన ఈ రిఫరెన్సులలో "షలోమ్" అని ఉందా లేక "బరూక్ హాషేమ్" అని ఉందా?  విశ్వాసులు ఎవరి దగ్గరకు వెళ్ళి ఏమి నేర్చుకుంటున్నారు? హెబ్రీ బాష నేర్చుకునేది ఇందుకేనా?

అపో.కా 17:21 ఏథెన్సు వారందరును అక్కడ నివసించు పరదేశులును క్రొత్త సంగతి చెప్పుటయందును వినుటయందును తమ కాలమంతయు గడుపుచుండిరి.

యషువ మెస్సీయ సమాజాలలో ఉన్న 90% విశ్వాసులు అందరు ఏథెన్సు వారిలా ఏదేదో కొత్తదనం కోరుకుని నాశనం అయ్యారు, అవ్వుతున్నారు.

నిర్గమ 9:16 యావె ఫరోతో: నా బలమును నీకు చూపుటకును, నా నామము భూలోకమందంతట ప్రచురమగుటకును నిన్ను నియమించితిని
రోమా 9:17 పౌలు దీన్నే ఉటంకించాడు: లేఖనము ఫరోతో చెప్పునదేమనగా — నేను నా బలము నీయందు కనుపరచునట్లును, నా నామము భూలోకమందంతట ప్రచురమగునట్లును నిన్ను నిలిపితిని.

ప్రపంచమంతా ఆయన నామము బయలుపరుస్తుంటే సాతాను గాడు యూదుల రబ్బీల ద్వారా ఆయన నామమును ఉచ్చరించకుండా వీళ్ళ నోళ్ళకు సీలు వేసేసాడు. అందుకే మన మధ్య ఉన్న ఈ యషువ మెస్సీయ సమాజముల వారు "యావె" అని పలకడం మానేసి యెలోహీమ్ వారు, అదోనై వారు,  హాషేమ్ వారు, అంటూ అమాయక విశ్వాసులను మోసం చేస్తూ సమాజాలు విడగొట్టి బ్రతికేస్తున్నారు.

అందుకే ఈ తప్పుడు బోధలు వీరంతా యూదుల రబ్బీల దగ్గర నేర్చుకున్నారని తెలియజేయడానికే వీరి కొరకు ఈ వ్యాసం వ్రాస్తున్నాను. దీనిని మీరంతా చదివి యూదుల రబ్బీలు యెలోహీమ్ కి వ్యతిరేకంగా ఎలా ఆయన నామమును ఉచ్చరించకుండా చేసారో తెలుసుకుని సత్యాన్ని గ్రహించి ఆ తప్పుడు బోధల నుండి బయటకు రండి.

Isaac E. Kusuma

క్రీ.పూ. 300 నుండి యూదులు YaHWeH పేరును పలకడం మానేశారు. కారణం: నిర్గమ 20:7 భయం — వ్యర్థంగా పలుకుతామేమో అని లేవీ 24:16 – “యావె నామమును దూషించువాడు మరణశిక్ష నొందవలెను” అనే వాక్యంకాబట్టి తోరా చదివేటప్పుడు YaHWeH కనిపిస్తే అదోనాయ్ అని, సాధారణంగా హాషేమ్ అని పలకడం మొదలుపెట్టారు.

"బారూక్ హాషేమ్" అనేది హీబ్రూ పదం . బారూక్ హాషేమ్ - ברוך השםబారూక్ = బారూక్ = ఆశీర్వదించబడిన, స్తుతింపబడును గాక హాషేమ్ = హా-షేమ్ = ఆ నామము = యావె నామముఅర్థం:" యావె నామము స్తుతింపబడును గాక" లేదా "దేవుని నామమునకు స్తోత్రం" లేదా "దేవునికి వందనాలు" యూదులు ఎందుకు వాడతారు? యూదుల ఆచారం ప్రకారం యావె అనే పవిత్ర నామాన్ని నేరుగా పలకకూడదు అని వారు భావిస్తారు. అందుకే యావె నామానికి బదులుగా "హాషేమ్" = ఆ నామము అని అంటారు.కాబట్టి ఏదైనా మంచి జరిగినప్పుడు, దేవుడు కృప చూపించినప్పుడు యూదులు "బారూక్ హాషేమ్" అంటారు.ఉదాహరణ: "మీరు ఎలా ఉన్నారు?" అని అడిగితే → "బారూక్ హాషేమ్, బాగున్నాను" అంటే "దేవుని కృప వలన బాగున్నాను" అని అర్థం. లేఖన ఆధారం: కీర్తన 113:2 " యావె నామము ఇది మొదలుకొని నిరంతరము స్తుతి నొందును గాక"గమనిక: మనం యావె నామాన్ని భయంతో దాచకూడదు. యోవేలు 2:32 " యావె నామమునుబట్టి ప్రార్థన చేయువారందరు రక్షణ పొందుదురు" అని లేఖనం చెబుతుంది. కాబట్టి "బారూక్ యావె" = " యావె నామము స్తుతింపబడును గాక" అనడం లేఖనానుసారం మరింత మంచిది.

Isaac E. Kusuma

# ఆధారం ఎక్కడ నుండి వచ్చింది?

నిర్గమ 20:7 నీ యెలోహీమ్ అయిన యావె నామమును వ్యర్థముగా ఉచ్చరింపకూడదు"

ఈ ఆజ్ఞను బట్టి యూదులు యెలోహీమ్ దేవుని పవిత్ర నామం יהוה ను పలకడం మానేశారు. ఎవరు దీన్ని క్రోడీకరించారు? రామ్బామ్ (Rambam) - మైమోనిడెస్ అనే గొప్ప రబ్బీ 12వ శతాబ్దంలో ఇలా రాశాడు: "యెలోహీమ్ పేరును వ్యర్థంగా పలకడం నిషిద్ధం. ప్రార్థన లేదా తోరా చదివేటప్పుడు తప్ప మిగతా సమయాల్లో పలకకూడదు".

"హాషేమ్" అనే పేరు ఎందుకు? హాషేమ్ = హీబ్రూలో "ఆ పేరు" అని అర్థం.

యూదులు యెలోహీమ్ అసలు పేరు పలకడం అవమానం అని భావించి, దానికి బదులుగా "హాషేమ్" (Ha Sheam) అని పిలుస్తారు. ప్రధాన దేవాలయం ఉన్నప్పుడు మహాయాజకుడు మాత్రమే సంవత్సరానికి ఒకసారి యోమ్ కిప్పూర్ రోజున అతి పరిశుద్ధ స్థలంలో ఆ పేరును పలికేవాడు.

ఇప్పుడు ప్రార్థనలో "అదోనాయ్" అని, మిగతా సమయాల్లో "హాషేమ్" అని అంటారు. ఒకే రబ్బీ చెప్పలేదు. ఇది తోరా ఆజ్ఞ + తాల్ముద్ + రామ్బామ్ (Rambam) లాంటి పెద్ద రబ్బీల బోధల వల్ల వచ్చిన సంప్రదాయం. రబ్బీ డేవిడ్ స్పెర్లింగ్ లాంటి ఆధునిక రబ్బీలు కూడా ఇదే చెబుతారు. yeshiva.coకానీ వాక్యం ఏం చెబుతుంది?

యోవేలు 2:32 "యావె నామమును బట్టి ప్రార్థనచేయు వారందరును రక్షింపబడుదురు"

అపొ.కా 2:21 పేతురు కూడా ఇదే వాక్యం ఉటంకించాడు.

యూదుల సంప్రదాయం ఒకవైపు, వాక్యం మరోవైపు ఉంది.

Isaac E.Kusuma

పరమతండ్రియైన యావె ఆయన నామమును ఉచ్చరించమని చెప్పాడు. వ్యర్ధముగా ఉచ్చరించకూడదు అంటే మొత్తానికి ఆయన నామనును ఉచ్చరించకూడదు అని కాదు గదా!

లేవీయులను ఖచ్చితంగా ఉచ్చరించమని చెప్పాడు. కేవలం పాపప్రాశ్చిత్తార్ధదినాన్న అని చెప్పలేదు గదా!

సంఖ్యాకాండము 6:22-27 — యాజక దీవెన / అహరోనీయ ఆశీర్వాదం ఇది యావె స్వయంగా మోషే ద్వారా అహరోనుకు, అతని కుమారులకు ఇచ్చిన దీవెన. ఇశ్రాయేలీయులను ఎలా ఆశీర్వదించాలో చెప్పిన వచనాలు. లేఖనం: 22 యావె మోషేకు ఈలాగు సెలవిచ్చెను —

23 నీవు అహరోనుతోను అతని కుమారులతోను ఇట్లనుము — మీరు ఇశ్రాయేలీయులను ఈలాగు దీవించుచు వారితో చెప్పవలెను,

24 యావె నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడును గాక;

25 యావె తన సన్నిధిని నీ మీద ప్రకాశింపజేసి నిన్ను కరుణించును గాక;

26 యావె నీ మీద తన సన్నిధిని ఎత్తి నీకు సమాధానము కలుగజేయును గాక.

27 ఈలాగు వారు ఇశ్రాయేలీయుల మీద నా నామమును ఉంచవలెను; అప్పుడు నేను వారిని ఆశీర్వదించెదను అని చెప్పెను.

## రషీ దేవుని నామాన్ని ఉచ్చరించకూడదు అని చెప్పాడా?

సూటిగా సమాధానం: అవును, రషీ అలాగే బోధించాడు.

రషీ ఎవరు? రషీ = Rabbi Shlomo Yitzchaki 1040-1105 CE. ఫ్రాన్స్‌కు చెందిన గొప్ప యూదా వ్యాఖ్యాత. తోరా, తాల్ముద్ మీద ఆయన వ్యాఖ్యానాలు యూదులకు ప్రామాణికం.

## రషీ ఏమి చెప్పాడు?

1. నిర్గమకాండము 3:15 మీద వ్యాఖ్యలో: యావె "ఇదే నా నామము నిత్యము" అన్న వచనానికి రషీ ఇలా రాశాడు:"לא כשאני נכתב אני נקרא""నేను వ్రాయబడినట్లు నేను పిలువబడను" అంటే: యావె అని వ్రాసినా, దాన్ని అలా పలకకూడదు, బదులుగా "అదోనాయ్" అని పలకాలి అని రషీ వివరించాడు.

2. దీనికి కారణం: యూదుల సంప్రదాయం ప్రకారం యావె నామం చాలా పవిత్రం. నిర్గమ 20:7 "నీ దేవుడైన యావె నామమును వ్యర్థముగా ఉచ్చరింపకూడదు" అనే ఆజ్ఞను వారు తప్పుగా అర్థం చేసుకున్నారు. "వ్యర్థముగా" అంటే "అసలు పలకకూడదు" అని భావించారు. అయితే లేఖనం ఏమి చెబుతుంది? 1. యావె తన నామం ప్రకటించమని చెప్పాడు: నిర్గమ 3:15 " యావె... ఇదే తరతరములకు నా జ్ఞాపకార్థ నామము"కీర్తన 105:1 "ఆయన నామమునుబట్టి ప్రకటన చేయుడి" 2. ప్రవక్తలు, రాజులు నామం పలికారు: దావీదు: “యావె నా కాపరి” కీర్త 23:1 యిర్మీయా: “యావె నామమునుబట్టి ప్రార్థన చేయువారు” యిర్మీ 10:23. యషువ మెస్సీయ నామం బయలుపరిచాడు: యోహాను 17:6 "నీవు లోకములోనుండి నాకు అనుగ్రహించిన మనుష్యులకు నీ నామమును నేను ప్రత్యక్షపరచితిని"యోహాను 17:26 "నీ నామమును వారికి తెలియజేసితిని"

రషీ మనుష్యుల సంప్రదాయాన్ని బట్టి యావె నామం పలకకూడదు అని చెప్పాడు. కానీ లేఖనం “యావె నామమునుబట్టి ప్రార్థన చేయువారందరు రక్షణ పొందుదురు” యోవేలు 2:32 అని చెబుతుంది.మనుష్యుల సంప్రదాయం కాదు — వాక్యమే ప్రమాణం. మార్కు 7:8 కాబట్టి మనం భయంతో నామాన్ని దాచకుండా, భక్తితో యావె అని పిలవాలి, ప్రకటించాలి.

Isaac E. Kusuma

# యాపె నామాన్ని పలకకూడదు అని చెప్పిన ఇతర రబ్బీలు ఎవరు?

రషీ ఒక్కడే కాదు. యూదుల సంప్రదాయం క్రీ.పూ 300 నుండే మొదలైంది. ముఖ్యమైన రబ్బీలు వీళ్ళు:

## 1. తాల్ముద్ కాలపు రబ్బీలు - క్రీ.శ 200-500

**a. రబ్బీ అబ్బాహు** - 3వ శతాబ్దం సన్హెడ్రిన్ 90a లో రాశాడు: "నామాన్ని పలికే వాడికి రాబోయే లోకంలో భాగం లేదు". యాపె నామం పలికితే నరకానికి పోతావు అని భయపెట్టాడు.

**b. . రబ్బీ యోసేకిద్దుషిస్** 71a లో: "దేవాలయంలో మాత్రమే యాజకులు నామాన్ని పలకాలి, బయట పలకకూడదు" అని నియమం చేశాడు. దేవాలయం క్రీ.శ 70 లో నాశనం అయ్యాక ఇక ఎవ్వరూ పలకకూడదు అని అయ్యింది.

## 2. మైమోనిడెస్ - రాంబామ్ - 1135-1204 CE

యూదుల్లో అతి గొప్ప రబ్బీ. మిష్నే తోరా అనే గ్రంథంలో రాశాడు:"ఈ గౌరవప్రదమైన నామం దేవాలయంలో మాత్రమే పలకబడేది... దేవాలయం నాశనం అయ్యాక దీన్ని మర్చిపోయారు" అంటే ఇప్పుడు పలకడమే నిషేధం అని తీర్పు ఇచ్చాడు.

## 3. రబ్బీ యోసేఫ్ కారో - 1488-1575 CE

Isaac E Kusuma

షుల్చన్ అరుఖ్ = యూదుల న్యాయశాస్త్రం. దీనిలో రాశాడు:" యావె నామాన్ని వ్రాసినట్లు చదవకూడదు. అదోనాయ్ అని చదవాలి" ఈ రోజుకీ ఆర్థోడాక్స్ యూదులు దీన్నే పాటిస్తారు.

## 4. ఈ సంప్రదాయం ఎప్పుడు మొదలైంది?

**సెప్టుఅజింట్ LXX** - క్రీ.పూ 250 హీబ్రూ లేఖనాన్ని గ్రీకులోకి తర్జుమా చేసేటప్పుడు యావె బదులు "కూరియోస్" = ప్రభువు అని రాశారు. ఇక్కడే మొదలు.

**మసోరెటిక్ యూదులు** - క్రీ.శ 600-1000 యావె అనే నామానికి అచ్చులు పెట్టేటప్పుడు కావాలనే "అదోనాయ్" అనే పదం అచ్చులు పెట్టారు. జనం తప్పుగా పలకకుండా చేసేందుకు. అసలు లేఖనం ఏం చెబుతుంది? యిర్మీయా 23:27 "నా జనులు బయలు దేవతనుబట్టి నా నామమును మరచినట్లు, తమ పొరుగువారికి కలలను చెప్పి నా నామమును మరచునట్లు వారు యోచించుచున్నారు" **యావె నామం మర్చిపోయేలా చేయడం బయలు ఆత్మ పని అని లేఖనం చెబుతుంది. రబ్బీలు చేసింది అదే.**యోవేలు 2:32 " యావె నామమునుబట్టి ప్రార్థన చేయువారందరు రక్షణ పొందుదురు" నామం పలకకపోతే ఎలా ప్రార్థిస్తాం? ఎలా రక్షణ?

రషీ, రాంబామ్, తాల్ముద్ రబ్బీలు అందరూ మనుష్యుల ఆజ్ఞలు పాటించమన్నారు. కానీ యషువ చెప్పాడు: "మీరు మీ పారంపర్యాచారము నిమిత్తము దేవుని ఆజ్ఞను నిరర్థకము చేయుచున్నారు" మార్కు 7:13. కాబట్టి మనం రబ్బీల మాట కాదు, యావె మాట వినాలి.

Isaac E.Kusuma

## ఏమిటీ! సంవత్సరానికి ఒక్కసారి పాపప్రాయశ్చిత్తార్ద దినాన్న మాత్రమే పలకాలా? అదీ ప్రధాన యాజకుడే మాత్రమే పలకాలా?

తాల్ముద్ రిఫరెన్స్: మహాయాజకుడు YaHWeH నామాన్ని 10 సార్లు పలికేవాడు మూలం: Mishnah Yoma 6:2 + Talmud Bavli Yoma 39b

లేవీయకాండము 16:30 వచనానికి తాల్ముద్ భాష్యం ఇలా చెబుతోంది: Mishnah Yoma 6:2 లో యోమ్ కిప్పూర్ అంటే ప్రాయశ్చిత్త దినము రోజు మహాయాజకుడు చేసే సేవ

1. 3 సార్లు - ఎద్దు కోసం పాపపరిహారార్ధ బలి చేసినప్పుడు Yoma 3:83
2. 3 సార్లు - మొదటి గొర్రె కోసం, అంటే యహువః కొరకు చీటి పడిన గొర్రె కోసం Yoma 4:1-2
3. 3 సార్లు - ప్రజల కోసం పాపపరిహారార్ధ బలి చేసినప్పుడు Yoma 6:2
4. 1 సారి - చివరిగా గొర్రెను అరణ్యానికి పంపేటప్పుడు Yoma 6:6

మొత్తం = 10 సార్లు

Talmud Bavli Yoma 39b లో ఇలా ఉంది:"And the Kohen Gadol would pronounce the Name ten times on that day: three times for his bull, three times for the goat that was offered to Hashem, three times for the scapegoat, and once for the lots.

Isaac E. Kusuma

## "ఎందుకు 10 సార్లు?

ప్రాయశ్చిత్త దినమున పాప క్షమాపణ పూర్తిగా జరగాలని, ప్రతి బలి దగ్గర YaHWeH నామాన్ని ఉచ్చరించి ప్రజల పాపాలను ఒప్పుకునేవాడు.

ఆయన నామం పలికినప్పుడు ప్రజలంతా సాష్టాంగపడి

"బారుక్ షేమ్ కెవోద్ మల్కుతో లెఓలామ్ వాఎద్" –

"ఆయన మహిమగల రాజ్య నామమునకు యుగయుగములు స్తోత్రము"

అని చెప్పేవారు. లేవీయ 16:30

"ఏలయనగా ఆ దినమున మిమ్మును పవిత్రపరచుటకు మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయబడును; యాహె సన్నిధిని మీ సమస్త పాపములనుండి మీరు పవిత్రపరచబడుదురు." వచనం ఆధారంగానే తాల్ముద్ ఈ 10 సార్లు నామ ఉచ్చారణను వివరిస్తుంది.

Note: ఈ రోజుల్లో యూదులు YaHWeH నామాన్ని పలకరు. కేవలం మహాయాజకుడు, కేవలం యోమ్ కిప్పూర్ రోజు, కేవలం దేవాలయంలో మాత్రమే పలికేవాడు. దేవాలయం నాశనం అయ్యాక ఆ సంప్రదాయం ఆగిపోయింది.

క్రీ.పూ. 300 నుండి యూదులు YaHWeH పేరును పలకడం మానేశారు. కారణం: నిర్గమ 20:7 భయం — వ్యర్థంగా పలుకుతామేమో అని లేవీ 24:16 — “యాహె నామమును దూషించువాడు మరణశిక్ష నొందవలెను” అనే వాక్యంకాబట్టి తోరా

Isaac E. Kusuma

చదివేటప్పుడు YaHWeH కనిపిస్తే అదోనాయ్ అని, సాధారణంగా హాషేమ్ అని పలకడం మొదలుపెట్టారు.

ప్రపంచమంతా ఆయన నామము బయలుపరుస్తుంటే సాతాను గాడు యూదుల రబ్బీల ద్వారా ఆయన నామమును ఉచ్చరించకుండా వీళ్ళ నోళ్ళకు సీలు వేసేసాడు. అందుకే మన మధ్య ఉన్న ఈ యషువ మెస్సీయ సమాజముల వారు "యావె" అని పలకడం మానేసి యెలోహీమ్ వారు, అదోనై వారు, హాషేమ్ వారు, అంటూ అమాయక విశ్వాసులను మోసం చేస్తూ సమాజాలు విడగొట్టి బ్రతికేస్తున్నారు.

**Dr. Isaac E. Kusuma ., D.D., Ph.D.,**

**Assembly of the living Elohim-India, Intl.**

www.aotle-india.org

**0091 98493 85038**

Isaac E. Kusuma